RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 25 పేజీలు - 08 మంగళవారం 23 డిసెంబర్ 2025

## విద్యుత్ ఉద్యోగులకు 17.651 శాతం డీఏ

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 22:** విద్యుత్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. 17.651 శాతం డీఏను ఖరారు చేసింది. 2025 , జూలై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు కానుంది. డీఏ పెంపు ప్రతిపాదనలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆమోదం తెలిపారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరికీ డీఏ వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల మొత్తం 71,387 మంది ఉద్యోగులు, ఆర్టిజన్లు, పెన్షనర్లకు లబ్ది చేకూరనుంది. అంతేకాకుండా విద్యుత్ సంస్థలపై నెలకు 9.39 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారం పడనుంది.

## ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

హకీంపేటలో ఘనంగా వీడ్కోలు పలికిన గవర్నర్, సిఎం



2లో

## గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

- ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/పనాజి,డిసెంబర్ 22:** గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ఘన విజయం సాధించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన, ప్రగతిశీల రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మిగతా2లో...



## ఇస్రో మరో భారీ ప్రయత్నం

### - 24 బాహుబలి రాకెట్ ప్రయోగం

**తొలి అక్షరం/నెల్లూరు,డిసెంబర్ 22:** సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించింది. గతంలో


మిగతా2లో...

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

● మంత్రులను ప్రత్యేకంగా అభినందనలు ● జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాల్సిందే
● కెసిఆర్ అసత్యప్రచారాలను బలంగా తిప్పికొట్టాలి ● మంత్రులతో సమీక్షలో సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 22:** పంచాయతీ ఎన్నికల ఫలితాలు సంతృప్తికరంగా వచ్చాయని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఇంకా బలంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సచివాలయంలో మంత్రులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. మూడు గంటలపాటు ఈ సమావేశం సాగింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడంపై మంత్రులను ప్రత్యేకంగా అభినందించారు ముఖ్యమంత్రి. పార్టీ కేడర్‌ను ఇదే ఉత్సాహంతో ముందుకు తీసుకు పోవాలని సీఎం పిలుపునిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మిగతా2లో...



## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టులో పిటిషన్

సోనియా, రాహుల్‌కు నోటీసులు..మార్చి12కు విచారణ వాయిదా

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** నేషనల్ హెరాల్డ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈడీ ఛార్జిషీటుపై ట్రయిల్ కోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను దర్యాప్తు సంస్థ హైకోర్టులో సోమవారంనాడు సవాలు చేసింది. దీంతో కేసులో నిందితులైన కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు మిగతా2లో...

## జనవరి 13 నుంచి కైట్ ఫెస్టివల్

- ఫెస్టివల్ ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష
- పునరుద్ధరించిన చెరువుల వద్ద ఉత్సవాలకు సూచన



2లో

# యువతకు వేదికగా జనసేన

## 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్

**తొలి అక్షరం/గుంటూరు,డిసెంబర్ 22:** యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టినట్లు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. యువతను రాజకీయంగా భాగస్వామ్యం చేయాలని, వారు రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడాలన్న సంకల్పంతో ఉన్నామని అన్నారు. కొత్త పంథాను నమ్ముకొని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారని, సిద్ధాంతాలను వదల్లేక వేలాది మంది చనిపోయారని అన్నారు. ఐడియాలజీ సరైంది కాకపోతే అనేక ఇబ్బందులు వస్తాయన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో జనసేన నిర్వహించిన 'పదవి- బాధ్యత' సమావేశంలో పవన్ మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీ కోసం బలంగా నిలబడ్డారని అందుకే మీ అందరికీ పదవులు వచ్చాయన్నారు. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలన్నారు. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం. మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలని పవన్ పేర్కొన్నారు. జనసేన నిస్వార్ధ రాజకీయాలతో కూటమిలో భాగమై, ప్రజలకు సేవ చేస్తోందన్నారు.






## పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

### - ఫోటోల మార్ఫింగ్‌పై ఢిల్లీ కోర్టు ఆదేశం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రముఖ సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ దాఖలు చేసిన వ్యక్తిత్వ హక్కుల పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టుసోమవారం విచారణ చేపట్టింది. జస్టిస్ మన్మీత్ ప్రీతం సింగ్ అరోరా ధర్మాసనం ఈ వ్యవహారాన్ని పరిశీలించింది. సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోలు, వీడియోలను అనుమతి లేకుండా వాణిజ్య అవసరాలకు మిగతా2లో...

## కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

- మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి
- రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?
- పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు
- ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి
- పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన
- కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు



2లో

## వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

● సోషల్ మీడియా వెట్టింగ్‌పై యూఎస్ వివరణ ● వీసా దుర్వినయోగం అరికట్టడానకే అని వెల్లడి



2లో

## కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

- ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అపసోపాలు
- హామీలపై మాయ మాటలు చెబితే ఎలా
- ఉత్తమ్‌కు విషయ పరిజ్ఞానం లేదు
- మండిపడ్డ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



2లో

# వీసా ప్రక్రియ విశ్వసనీయత పెంచే యత్నం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 22:** అమెరికా దౌత్య కార్యాలయం హెచ్-1, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల కోసం గ్లోబల్ అలర్ట్ జారీ చేసింది. డిసెంబర్ 15 నుంచి 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్' వీసా స్క్రీనింగ్‌లో భాగంగా దరఖాస్తుదారుల ఆన్‌లైన్ ప్రెజెన్స్ అంటే సోషల్ మీడియా, డిజిటల్ యాక్టివిటీ సమీక్ష పరిధిని విస్తరించినట్లు వెల్లడించింది. ఈ కొత్త విధానం అన్ని దేశాలకు చెందిన దరఖాస్తుదారులకు వర్తించనుంది. ఈ చర్య వీసా కార్యక్రమం దుర్వినియోగాన్ని అరికట్టడం కోసమేనని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టం చేసింది. ఫేక్ జాబ్ ఆఫర్లు, తప్పుడు సమాచారం, మధ్యవర్తుల పాత్ర వంటి అక్రమాలను నియంత్రించడం ద్వారా అమెరికా సంస్థలు నిజమైన, అర్హత కలిగిన తాత్కాలిక విదేశీ ఉద్యోగులను నియమించుకునేలా చేయడమే లక్ష్యమని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలు, కాన్సులేట్లు వీసా దరఖాస్తులను యథావిధిగా స్వీకరిస్తూ ప్రాసెస్ చేస్తున్నాయి. అయితే ఆన్‌లైన్ సమీక్ష విస్తరణ కారణంగా అదనపు ప్రాసెసింగ్ సమయం పట్టే అవకాశం ఉందని దరఖాస్తుదారులకు ముందుగానే సూచించారు. వీసా వ్యవస్థలో మోసాలు, నకిలీ ఉద్యోగ ఆఫర్లు, తప్పుదారి పట్టించే సమాచారం వంటి అంశాలపై అమెరికా గత కొంతకాలంగా కఠినంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలోనే సోషల్ మీడియా, ఆన్‌లైన్ కార్యకలాపాల సమీక్షను స్టాండర్డ్ వీసా స్క్రీనింగ్‌లో భాగంగా చేర్చింది. ఇది ఏ ఒక్క దేశం లేదా సమూహాన్ని లక్ష్యంగా చేసుకున్న చర్య కాదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అనంతరం అమెరికాలో ఉద్యోగం కోరుకునే పలువురు దరఖాస్తుదారులు గోప్యతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ ప్రొఫైల్స్ పబ్లిక్‌గా ఉంచడం వల్ల వ్యక్తిగత సమాచారం డేటా బ్రోకర్ల చేతుల్లోకి వెళ్లి కాపీ లేదా అమ్మకం జరిగే ప్రమాదం ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. కొంతమంది దరఖాస్తుదారులు ప్రభుత్వమే అధికారిక అకౌంట్ల నుంచి రిక్వెస్ట్ పంపడం, లేదా వీసా ఇంటర్వ్యూ సమయంలో మొబైల్ ద్వారా ప్రొ÷ల్ చూపించే అవకాశం ఇవ్వాలని సూచించారు. అయితే ఈ అభ్యంతరాలపై ఇప్పటివరకు అమెరికా అధికారులు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయలేదు. అమెరికా అధికారుల ప్రకారం ఆన్‌లైన్ ప్రెజెన్స్ సమీక్ష ప్రపంచవ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తుదారులకు సమానంగా వర్తిస్తుంది. వీసా పక్రియ యొక్క విశ్వసనీయతను కాపాడటమే దీని ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు.

# సంతృప్తికరంగా పంచాయితీ ఫలితాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఇదే ఉత్సహం చూపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్‌పై కూడా ఈ సమావేశంలో చర్చించారు. అసెంబ్లీ సమావేశాలు, స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చించారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులపై సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రాష్ట్రంలోని అన్ని జెడ్పీ పీఠాలను క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టాలి అనే విషయాన్ని త్వరలోనే నిర్ణయిందామని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసత్య ప్రచారాలను మనం బలంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలమూరుకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జనవరి మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహిందామని తెలిపారు. ఈ సమావేశాల్లో కృష్ణా, గోదావరికి కేసీఆర్ చేసిన అన్యాయాన్ని పూర్తిస్థాయిలో మనం వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌పై బిఆర్ఎస్ తీరును ఎండగట్టి,నదీ జలాలు, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపైన అసెంబ్లీలో ప్రధానంగా చర్చ జరుగనుందని సమచారం. అంతేకాదు ఎంపీటీసీ, జడ్జీటీసీ ఎన్నికలకు ఎప్పుడు వెళ్లాలి? అనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. అంతేకాదు జిహెచ్ఎంసి ఎన్నిలకపై కూడా అధికార పార్టీ దృష్టి సారించనుంది. అలానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లపై కూడా రేవంత్ సర్కార్ చర్చించనుందని వార్తలు వినిపిస్తున్నాయి. బీసీ రిజర్వేషన్ల పెంపు దిశగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రచించనుందని సమాచారం.

# కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 22:** కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# జనవరి13 నుంచి కైట్ ఫెస్టివల్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 22:**సంక్రాంతి పండుగను పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 13వ తేదీ నుంచి కైట్ ఫెస్టివల్ నిర్వహించనున్నారు. దీని ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ వాతావరణానికి తగిన విధంగా హైదరాబాద్ నగరపు సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా కైట్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కైట్ ఫెస్టివల్ కు ప్రత్యేక గుర్తింపు, విస్తృత ప్రచారం కల్పించేలా సరైన పేరు, ప్రత్యేక బ్రాండింగ్, ఆకర్షణీయమైన లోగోను రూపొందించాలని సంబంధిత శాఖలను ఆయన ఆదేశించారు. హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువుల వద్ద ఈ కైట్ ఫెస్టివల్ ను నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షను సిఎస్ తెలిపారు. దీని ద్వారా నగరంలోని నీటి వనరుల పునరుద్ధరణలో సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యమని ఆయన అన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో కైట్ ఫెస్టివల్ కు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించి సమన్వయం చేయడానికి జిహెచ్ఎంసి హెచ్ఎండిఎ , హైడ్రా తరఫున ఒక్కొక్క ప్రత్యేక అధికారిని నియమించాలని ఆయన ఆదేశించారు. జనవరి మొదటి వారం నుంచి మంత్రులు పునరుద్ధరించబడిన చెరువులను సందర్శించి ఏర్పాట్లను సమీక్షిస్తారని ఆయన తెలిపారు. మావేశంలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ నగరవ్యాప్తంగా హైడ్రా ద్వారా పునరుజ్జీవింపబడిన చెరువులపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, పర్యావరణ స్థిరత్వం , ప్రజాప్రయోజనాల కోసం చేపట్టిన పునరుద్ధరణ పనులను వివరించారు.

# కెసిఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీలా మాట్లాడారు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 22:** రేవంత్ రెడ్డికి నీతి జాతి లేదని, ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో కూడా తెలియనది, రేవంత్ రెడ్డి... రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ స్ట్రీట్ రౌడీ మాదిరి మాట్లాడారని విమర్శించారు. త్యాగాల చరిత్ర తమది అని.. వెన్నుపోటుకు మారు పేరు రేవంత్ రెడ్డి అని కామెంట్స్ చేశారు. సంకుచిత, మరగుజ్జు మనస్తత్వంతో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను తెలంగాణ ద్రోహిగా కేసీఆర్ ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. కేసీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నిస్తే.. సీఎం, నీళ్ళ మంత్రికి ఎందుకంత నొప్పి అని నిలదీశారు. ఎవరి ఒత్తిడితో నీటి వాటాను తగ్గించుకున్నారని ప్రశ్నించారు. 45 టీఎంసీలకు.. మంత్రి ఉత్తమ్ స్వయంగా తన దస్తూరితో కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఉత్తర కుమారుడిలా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అనుభవమంతా దోపిడికి, లూటీకి పనికొస్తుం దంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆదివారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలపై రేవంత్ రెడ్డి చిట్‌చాట్‌లో స్పందించిన తీరును బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తప్పుపట్టారు. తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ ఒక స్టేట్స్‌మెన్‌లా మాట్లాడితే.. రేవంత్ రెడ్డి స్ట్రీ రౌడీలా మాట్లాడారని విమర్శించారు. ఓ గల్లీ రౌడీ మాటల్లా, ఓ గూండా మాటల్లా రేవంత్‌రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. తెలంగాణకు ఒక నొక్కుపడనియ్యను అని కేసీఆర్ చాలా గొప్పగా మాట్లాడారని, ఆ మాటతో సీఎం రేవంత్‌రెడ్డికి, నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వచ్చిన నొప్పి ఏమిటో అర్థం కావడం లేదని హరీశ్ రావు అన్నారు. తప్పు చేసింద్రు కాబట్టే వాళ్లకు నొప్పి కలుగుతున్నదని వ్యాఖ్యానించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిన్న ఉత్తరకుమారుడిగా తేలిపోయారని ఎద్దేవా చేశారు. ఆసరా పింఛన్‌లను రూ.4 వేలకు పెంచుతామని ఎందుకు పెంచలేదని కేసీఆర్ ప్రశ్నించారని, దానికి మీరు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అపారమైన అనుభవం ఉన్నదని, నిధులు ఎలా సమీకరించాలో, ప్రజలకు ఎలా ఇవ్వాలో బాగా తెలుసని ఎన్నికల ముందు చెప్పింద్రు కదా.. ఇప్పుడు ఏమైంది మీ అనుభవం అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. మీ అనుభవం అంతా దోపిడీలకు, కమిషన్‌లకు, వాటాలకు, లూటీలకే సరిపోయిందా..? అని ప్రశ్నించారు. 'బీఆర్ఎస్ హయాంలో ఆటో డ్రైవర్‌కు ఫోన్ చేస్తే యూరియా బస్తాలు తెచ్చి ఇంట్లో వేసి వెళ్లేవారని, ఇప్పుడు చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందని, యాప్‌లు, మ్యాప్‌లతో రైతులను ఎందుకు గోసపెడుతున్నరని కేసీఆర్ ప్రశ్నించారు. దానికి మీ సమాధానం ఏదీ అని హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్ నగర శ్రేయస్సు కోసం తాము ఫార్మాసిటీ కోసం కేటాయించిన స్థలంలో ఇప్పుడు ఫ్యూచర్ సిటీ ఎందుకు అంటున్నారని కేసీఆర్ అడిగిన ప్రశ్నకు సీఎం నుంచి సమాధానం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ముగిసిన రాష్ట్రపతి శీతాకాల విడిది

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 22:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ శీతాకాల పర్యటన ముగిసింది.. హకీంపేట్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడ్కోలు పలికారు. రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు ఉన్నారు. దాదాపు ఆరు రోజులపాటు ముర్ము హైదరాబాద్‌లో బస చేశారు. ఈ నెల 17న హైదరాబాద్ చేరుకున్న ఆమె.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 19న రామోజీఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ నిర్వహించారు. ఆరు రోజుల శీతాకాల విడిది ముగించుకున్న రాష్ట్రపతి..ప్రత్యేక విమానంలో ఢిల్లీ పయనమయ్యారు. ఆమెకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర కిషన్‌రెడ్డి తదితరులు వీడ్కోలు పలికారు.

# గోవా పంచాయితీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం

**(మొదటి పేజీ తరువాయి)**

ట్వీట్ చేశారు. 'సుపరిపాలనకు గోవా ప్రజలు అండగా నిలిచారు. ప్రగతిశీలక రాజకీయాలకు పట్టం కట్టారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ-ఎంజీపీ (ఎన్డీయే) కుటుంబానికి బలమైన మద్దతు ఇచ్చిన నా సోదరులకు, సోదరీమణులకు కృతజ్ఞతలు' అని అన్నారు. గోవా అభివృద్ధి దిశగా ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలకు ప్రజాతీర్పు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం పునరకింతమవుతుందని పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారణమైన కార్యకర్తలను ప్రధాని అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల్లో బీజేపీపై నమ్మకం ఉంచి ఘన విజయం అందించిన ఓటర్లకు ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ-ఎంజీపీ కూటమి నుంచి గెలుపొందిన అభ్యర్థులను అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వంపై ప్రజలు నిర్ణయాత్మక తీర్పునిచ్చారని అన్నారు. 'గోవాలో బీజేపీ నెంబర్ 1. ఇంతటి ఘనవిజయంతో బీజేపీని ఆశీర్వదించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం పేర్కొన్నారు. గోవా జిల్లా పంచాయతీ ఎన్నికల ఫలితాలు సోమవారంనాడు వెలువడ్డాయి. మొత్తం 50 సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుని ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, స్వతంత్ర అభ్యర్థులు 5 సీట్లు గెలుచుకున్నారు. మహారాష్ట్ర గోమంతక్ పార్టీ (ఎండీపీ) రెండు స్థానాల్లో గెలుపొందగా, గోవా ఫార్వార్డ్ పార్టీ (జీఎఫ్‌పీ), ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), రివల్యూషనరీ గోన్స్ పార్టీ (ఆర్‌జీపీ) ఒక్కో సీటు చెప్పున గెలుచుకున్నాయి. బీజేపీ ఈ ఎన్నికల్లో ఎంజీపీతో కలిసి పోటీ చేయగా, జీఎఫ్‌పీ పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసింది. 2027లో గోవా అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 2012 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉంది.

# ఇస్రో మరో భారీ ప్రయత్నం

**(మొదటి పేజీ తరువాయి)**

పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో ఛైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి సవాల్

**(మొదటి పేజీ తరువాయి)**

హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈడీ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో ఈడీ దర్యాప్తు పూర్తి చేసిందని, సాక్ష్యాలను సేకరించిందని, కేసులో భాగంగా పలుచోట్ల సోదాలు కూడా జరిపిందని చెప్పారు. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోకుండా దిగువ కోర్టు తప్పు చేసిందని ఆయన వాదించారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే మార్చి 12వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు గత మంగళవారంనాడు నిరాకరించింది. చార్జిషీటును తిరస్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా కాకుండా, ప్రైవేటు వక్తి సుబ్రమణ్యం స్వామి దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా చార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేమని ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ గాగ్నే తప్పుపట్టారు. చట్టం ప్రకారం దీన్ని విచారించడం సాధ్యం కాదన్నారు. ఢిల్లీ పోలీసు శాఖకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ప్రత్యేక న్యాయమూర్తి గుర్తుచేశారు. అలాంటప్పుడు ఈడీ చార్జిషీటు ఆధారంగా తీర్పు ఇవ్వడం తొందరపాటే అవుతుందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ కేసులో ఈడీ దర్యాప్తును కొనసాగించవచ్చని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈడీ ఛార్జిషీట్లులో సోనియగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతో పాటు సుమన్ దూబే, శామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్, సునీల్ భండారి పేర్లు చేర్చింది.

# పవన్, ఎన్టీఆర్‌ల పిటిషన్లపై విచారణ

**(మొదటి పేజీ తరువాయి)**

వినియోగించడం, తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ వ్యక్తిత్వ హక్కులకు భంగం వాటిల్లుతోందని ఎన్టీఆర్, పవన్ కల్యాణ్ పిటిషన్లలో పేర్కొన్నారు. వీరిద్దరి తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ వాదనలు వినిపించారు. మార్ఫింగ్ ఫొటోలు, అవమానకర పోస్టులు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుల్లో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే కొన్ని లింకులను తొలగించినట్లు ప్రతివాదులు కోర్టుకు వివరించారు. అయితే తొలగించిన లింకులపై ఆదేశాలు జారీ చేయడానికి ముందు సంబంధిత ఖాతాదారులకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. లింకులు అభిమానుల ఖాతాల నుంచి వచ్చినవని ఇన్‌స్టాగ్రామ్ నిరాకరణతో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు సూచించింది. గూగుల్ తమ వినియోగదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలని లేదా ఖాతాలను నిలిపివేయాలని ఆదేశించింది. సంబంధిత లాగిన్ వివరాలను మూడు వారాల్లో అందించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను మే 12వ తేదీకి వాయిదా వేసింది.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజన

## - జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 22:** జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం.. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జీహెచ్‌ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్‌ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. ఆ నివేదికను బయటపెట్టలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు. చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది బుధవారమే కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటివరకు అందిన 3,100 అభ్యంతరాలు పరిష్కరిస్తున్నామన్నారు.

# భవిష్యత్తు నిర్మాణంలో గణితం ఎంతో కీలకం

• ఈ టెక్నోలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు •ఆకట్టుకున్న విద్యార్థుల గణిత విజ్ఞాన ప్రదర్శన ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి









**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 22:** భవిష్యత్తు నిర్మాణంలో గణితం ఎంతో కీలకమైనదని ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ తిరుపతిరెడ్డి అన్నారు.సోమవారం ఐనవోలు మండలం ఖమ్మం హైవే పై గల ఏకశిలా ఈ టెక్నో పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థులు స్వయంగా రూపొందించిన గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. కాగా ప్రదర్శనను పాఠశాలలోని తోటి విద్యార్థులు సందర్శించి వాటి పనితీరు,ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రదర్శనలో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్ లు అందించి అభినందనలు తెలిపారు. ప్రస్తుత సాంకేతిక రంగంలో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే గణిత విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించడం పట్ల చైర్మన్ తిరుపతి రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యండి. బాబా, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్, గణిత శాస్త్ర విభాగ ఇంచార్జ్ జి.దేవేందర్, పాఠశాల ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన నూతన సర్పంచులను సన్మానించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య







**పెద్దవంగర డిసెంబర్ 22 తొలి అక్షరం:** మండలంలోని నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచులు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ అభివృద్ధికి పని చేయాలని ఈదురు అయిలయ్య బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోరారు బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్లు బలోపేతనానికి కృషి చేయాలని అన్నారు నూతన సర్పంచ్లు పోచంపల్లిలో వెంకన్న. వడ్డె కొత్తపల్లి పరశురాములు ఆర్ కె తండా యమున.ఆర్ సి తండా కవిత.మోత్య తండా కవిత. టిక్యా తండా దివ్యభారతి. కన్వాయి గూడెం కాసాని హరీష్.రాజమను సింగ్ తండా. పటేల్ నాయక్. గ్రామపంచాయతీ నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారనానికి హాజరై వారిని సన్మానించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ ఎక్స్ మార్కెట్ మాజీ చైర్మన్ తొర్రూరు కేతిరెడ్డి సోమ నరసింహ రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్.మండల బి ఆర్ ఎస్ నాయకులు శ్రీరామ్ సుధీర్. మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకంట్ల వెంకన్న. దుంపల సమ్మయ్య.రాసాల సమ్మయ్య.గ్రామ పార్టీ అధ్యక్షులు కేశ బోయిన కుమారస్వామి. ఆంగోత్ సీతా నాయక్. జాటోత్ దస్రు నాయక్.మాజీ సర్పంచులు జాటోత్ చిలుకమ్మ.ధరావత్ బీమా నాయక్. మండల సంయుక్త కార్యదర్శి కుందూరు వెంకన్న.మాజీ ఎంపీటీసీలు పసులేట్టి వెంకట్రామయ్య.గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శులు బానోత్ సోమన్న. బుధారపు శ్రీను .జాటోత్ వెంకన్న. మాజీ ఉపసర్పంచులు మొర్రి గాడిదల శ్రీనివాస్ గుగులోతు రవి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి. యూత్ నాయకులు గిరిగాని రవి. బొల్లు సతీష్.దంతాలపల్లి శ్రీను.(పాల) తండాల శోభన్.తదితరులు పాల్గొన్నారు

# అప్పలరావుపేట గ్రామంలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**- సర్పంచ్ ఉడుగుల అశోక్**

**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అప్పలరావుపేట గ్రామంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ ఊడుగుల అశోక్ ఉప సర్పంచ్ మాలి బిక్షం మరియు వార్డు సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ పథకాలు నిరుపేదలైన అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా గౌరవ ఎమ్మెల్యే మాధవరెడ్డి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉడుగుల అశోక్, పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేపించిన ఎమ్మెల్యే మామిడాల యశశ్విన్ రెడ్డి










**పెద్దవంగర డిసెంబర్ 22 తొలి అక్షరం:** మండలం లోని పెద్దవంగర గ్రామ నూతన సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ముద్దసాని పారిజాతం సురేష్ , అలాగే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి పాల్గొని వారు యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ బలపరిచిన అభ్యర్థులు వార్డు సభ్యులపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన ముద్దసాని పారిజాతం సురేష్ గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పని చేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అన్నారు.గ్రామంలో తాగునీటి సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు, విద్యా–వైద్య సదుపాయాల విస్తరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా ప్రజాప్రతినిధులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన ముద్దసాని పారిజాతం సురేష్ గ్రామంలోని మహిళలకు ప్రేరణగా నిలిచి, మహిళా సాధికారత, స్వయం ఉపాధి కార్యక్రమాలకు మరింత ఊతమివ్వాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో పార్టీ రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యతతో ముందుకు సాగాలని, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా పాలన సాగించాలని సూచించారు..కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గ్రామ స్వరాజ్యానికి, పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని,గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు స్పష్టం చేశారు మండలంలోని అవుతాపురం తోటకూరి శ్రీనివాస్.కోరిపెల్లి రంగు మురళి.బొమ్మకల్ కొడకంటి యాకయ్య.చిన్నవంగర ముస్కు పూలమ్మ. ఉప్పరిగూడెం దుంపల శ్రీదేవి శ్యామ్. ఎల్ బి తండా పరమేష్. బిసి తండా రమేష్.గంట్లకుంట్ల యాకాలక్ష్మి. చిట్యాల ఈదురు బుచ్చమ్మ.పోచారం శ్యామసుందర్ రెడ్డి. కంద్య తండా శంకర్. బోత్తలతండా కల్పన. జయరాం తండా విజయ సోమన్న.మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీడీఓ వేణుమాధవ్. ఎం ఈ ఓ శ్రీనివాస్. అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్,పొడిశెట్టి సైదులు. ముత్యాల పూర్ణచందర్. ఎదవెల్లి భూపాల్ రెడ్డి. సంకపెల్లి రవీందర్ రెడ్డి. వంశీ. కృపాకర్. ఎల్లయ్య. మల్లయ్య. శ్రీనివాస్. వెంకన్న. ఉప్పలయ్య. యాకయ్య.అనపురం కిషోర్. కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజల భాగస్వామ్యంతోనే ఆదర్శ గ్రామ నిర్మాణం సాధ్యం: సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్

**పారదర్శక పాలనతో మోత్కుల గూడ అభివృద్ధి. సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్**

**ప్రజల నమ్మకానికి న్యాయం చేస్తా... ఉప సర్పంచ్ నర్సింలు**

**ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారంతో .... గ్రామ రూపురేఖ మార్చేస్తా.!**



**తొలి అక్షరం/నందిగామ, డిసెంబర్ 22:** నందిగామ మండలం మోత్కుల గూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఆమెతో పాటు ఉప సర్పంచ్ వానరసి నరసింహులు, వార్డు సభ్యులు లక్ష్మమ్మ, జెట్ట నాగేష్, జెట్ట సంతోషం, జెట్ట నరేష్, వానరసి లక్ష్మమ్మ, బీర్ల రమేష్, ఎత్తిన శైలజలు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎం భగవత్, గ్రామ కార్యదర్శి ప్రదీప్ హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ మాట్లాడుతూ... ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ పారదర్శక పాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ ప్రజల విశ్వాసంతో తనకు ఈ బాధ్యత అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం 2018 రూపొందించిన నియమా వారి ప్రకారం తన విధులను బాధ్యతలను నిష్టతో నిజాయితీగా నిర్వర్తిస్తానని ప్రమాణం చేశారు.గ్రామ అభివృద్ధిని కేంద్రబిందువుగా చేసుకొని తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, రహదారులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి సాధిస్తామని భీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరించే విధంగా పనిచేస్తానని, గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారుల సహకారంతో పాటు గ్రామస్తుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని ఆమె కోరారు. మోత్కుల గూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



# సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజాసేవలో పాల్గొన్న శ్యామసుందర్ రెడ్డి





**పెద్దవంగర డిసెంబర్ 22 తొలి అక్షరం:** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో కలిగి ఉండాలని సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు సోమవారం మండలంలోని పోచారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో భానోత్ సురేందర్ నాయక్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు టీషర్ట్స్ బ్లాక్ బోర్డ్స్, లయన్స్ క్లబ్ సహకారంతో స్కూల్ బ్యాగులు నోట్ బుక్స్ అందించారు కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్.ఉప సర్పంచ్ సీతారామ్ నాయక్. మద్దెల యకన్న, కాలేరు కరుణాకర్,బానోత్ వెంకన్న. బానోత్ శంకర్, శ్రీను, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకారం చేసిన ప్రతి గ్రామ సర్పంచికి ఆర్థిక శుభాకాంక్షలు

**- వరికల్ గోపాల్ రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్**



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 22:** రామన్నపేట మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం చాలా గొప్ప విషయమని ఎన్నికైన ప్రతి ఒక్కరికి ఆర్థిక శుభాకాంక్షలు రామన్నపేట ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు కోసం రాబోయే రోజుల్లో మీ అందరిసలహాలు సూచనలు ఇవ్వాలని అందరం కలిసికట్టుగా ఉండి రామన్నపేట నియోజకవర్గాన్ని సాధించుకోవాలని తెలిపినారు


# చంద్రగొండ గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బక్కి కవిత -అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ రథసారథి భక్కి కవిత– అశోక్ మేజర్ గ్రామపంచాయతీ చంద్రగొండ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రమాణ స్వీకారానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి చంద్రుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్‌కు సన్మానం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని మొరిపిరాల గ్రామ నూతన సర్పంచ్గా సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేసిన ఆంబోజు ధనమ్మ శంకరయ్యకు సన్మానం చేసిన మొరిపిరాల గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,వార్డ్ మెంబెర్స్ లక్ష్మి, ఆనంద్,సరిత,యాదయ్య,ప్రవీణ్,సంజీవ,నరసమ్మ,గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, ప్రశాంత్,శివ, తనుష్,రాజశేఖర్,నవీన్ రెడ్డి,అనిల్ మరియు కాంగ్రెస్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బంజరపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారంలో సన్మానించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నాల స్వామి





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని బంజరపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భూక్య రమేష్ మరియు ఉప సర్పంచ్ ఎర్ర రాజు -సుజాత లను శాలువాతో సత్కరించి పూల గ్రుచ్ఛం తో సన్మానించిన బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పొన్నాల స్వామి- ఉమా లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా పాల్గొనడం జరిగింది.

## తిమ్మాపురం గ్రామ నూతన సర్పంచుగా కోస్న లక్ష్మికిష్టయ్య ప్రమాణస్వీకారం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని తిమ్మాపురం గ్రామ నూతన సర్పంచ్గా సోమవారం రోజున కోస్న లక్ష్మికిష్టయ్య గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజల మధ్య ప్రమాణస్వీకారం చేసినారు. ఉప సర్పంచ్గా బట్టు మహేష్ మరియు వార్డు మెంబర్లుగా బట్టు సుగుణమ్మ, కోస్న మమత, కోస్న శైలజ, తుమ్మల మహేందర్ రెడ్డి, తోల్పునూరి చంద్రయ్య గౌడ్, బొంత సుజాత, నాగం శేఖర్ రెడ్డి లు ప్రమాణస్వీకారం అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి చిప్పలపల్లి జనరంజన్,గ్రామ పెద్దలు,గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకారోత్సవం




**తొలి అక్షరం/వలిగొండ, డిసెంబర్, 22:** ఈరోజు వలిగొండలోని పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారోత్సవం చేశారు ఎంపీడీవో జలంధర్ రెడ్డి గారిచే, నాకు ఇంత పెద్ద బాధ్యతలు అప్పజెప్పిన వలిగొండ పట్టణ ప్రజలకు, ఎప్పటికి రుణపడి ఉంటానని, కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ ముద్దుబిడ్డ, ఎమ్మెల్యే సహకారంతో, గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని నా సహా శక్తుల కృషి చేస్తానాన్ని వలిగొండ పట్టణ ప్రజలకు మాట ఇస్తున్న అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నకోర్పోల్ గ్రామపంచాయతీ సర్పంచ్,పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకారం

**- గ్రామ సర్పంచ్ బానోత్ అనిత- బద్రునాయక్**









**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 22:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చిన్నకోర్పుల్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మరియు నెక్కొండ పిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తి అశోక్, నెక్కొండ మార్కెట్ వ్యవసాయ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మరియు వరంగల్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకొని నాపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకున్నందుకు చిన్నకోర్పోల్ గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉదయం 10 గంటలకు చిన్న కోర్పోల్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీర్వాదంతో చిన్నకోర్పోల్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సహకారంతో మామిడిపల్లి గ్రామాన్ని ఆదర్శంగా నిలుపుతా...

**పారదర్శక పాలనతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. సర్పంచ్ హన్మంత్ రెడ్డి**

**సర్పంచ్‌గా హన్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్‌గా రాజు బాధ్యతలు స్వీకరణ**

**పదవి స్వీకరించిన మొదటి రోజే ప్రామాణిక మంచి నీరు ఏర్పాటు కు శ్రీకారం**






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** నందిగామ మండలం మామిడి పల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఘనంగా ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌గా మోత్కూరు హన్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్‌గా మామిల్ల పల్లి రాజు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే వార్డు సభ్యులుగా చిర్ర ప్రభాకర్, ఉడుత ప్రభు, మామిల్ల పల్లి అనిత, కారే శ్రీకాంత్, తూర్పు ఉషారాణి, ఆలూరు శ్రీపాల్ రెడ్డి, ఎండి సమీరా బేగం, జినుకుంట్ల రాఘవేందర్ గౌడ్, జినుకుంట్ల మమతలు తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని ఎంఈవో జి. శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోత్కూరు హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ పారదర్శక పాలన అందిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారం తో ఆదర్శ గ్రామంగా నిలుపుతానని అన్నారు. ప్రచారం చేస్తున్న సందర్భంలో ఈ వార్డులో తాగునీటి సమస్య ఉందని తమ దృష్టికి వచ్చింది. గ్రామ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే ప్రామాణిక మంచి నీరు అందించేందుకు కొబ్బరి కాయ కొట్టి పూజ చేసి బోర్ వేల్ కు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి బీజం వేసామని స్పష్టం చేశారు. అలాగే మహిళా సంఘాలకు భవనం , వీధిలైట్లు, అండర్ డ్రైనేజ్, తదితర సమస్యలను అతి త్వరలోనే నెరవేర్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సర్పంచ్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




**తొలి అక్షరం/కొడకండ్ల డిసెంబర్ 22:** కొడకండ్ల గ్రామ నూతన సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దూలం మమత సతీష్ ప్రమాణస్వీకార మహోత్సవంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కొడకండ్ల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై, పార్టీ బలపరిచిన అభ్యర్థిపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన దూలం మమత సతీష్ గ్రామాభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సర్పంచ్ పదవి అధికారానికి కాదు, సేవకు సంబంధించినదని, గ్రామ ప్రజల సమస్యలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, విద్యా-వైద్య సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. మహిళా సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన దూలం మమత సతీష్ మహిళలకు ఆదర్శంగా నిలిచి, మహిళా సాధికారతకు మరింత ఊతమివ్వాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామంలో ఐక్యత, సమైక్యతతో ముందుకు సాగుతూ, పార్టీ భేదాలు పక్కనపెట్టి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పాలన సాగించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికే కట్టుబడి ఉందని, గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెరువు ముందు తండా గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- సర్పంచ్ అభ్యర్థి కునుసోత్ మంగమ్మ- శ్రీను
- ఉప సర్పంచ్ మూడు మంగమ్మ -రాజేందర్







**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందు తండా గ్రామపంచాయతీ సర్పంచి పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగింది. చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకారం సందర్భంగా సర్పంచ్ పులుసు మంగమ్మ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా 6 తండాలుగా ఉన్న గ్రామ పంచాయతీకి న్యాయం జరగలేదని ఇప్పుడు నన్ను గెలిపించినందుకు ఖచ్చితంగా అన్ని తండాలకు న్యాయం చేస్తానని ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది .వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గం, నెక్కొండ మండలం, చెరువు ముందరి తండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కునుసోతు మంగమ్మ – శ్రీను అను నాపై నమ్మకంతో 59 ఓట్ల అత్యధిక మెజారిటీని ఇచ్చి, అఖండ విజయాన్ని అందించిన చెరువు ముందరి తండా గ్రామ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సోమవారం రోజున, ఉదయం 1:30 గంటలకు చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆశీర్వాదంతో చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఇట్టి పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వ్యాపారస్తులు, రైతులు, మహిళలు, యువకులు, పార్టీలకు అతీతం రావడం జరిగింది.

## రాజ్యాంగ విధేయతతో నిష్పక్షపాత పాలన చేస్తా.: పద్మమ్మ

**శ్రీనివాసుల గూడా గ్రామ సర్పంచ్‌గా కుమ్మరి పద్మమ్మ ప్రమాణ స్వీకారోత్సవం**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** నందిగామ మండలం శ్రీనివాసుల గూడా గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీఎం ఉదయ్ కుమార్, గ్రామ కార్యదర్శి మురహరమ్మ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమ్మరి పద్మమ్మ మాట్లాడుతూగ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన తాను, శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని ప్రమాణం చేశారు. భారత దేశ సార్వభౌమత్వం, ఏకత్వాన్ని కాపాడుతూ, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 మరియు దాని కింద రూపొందించిన నియమావళి ప్రకారం తన విధులు, బాధ్యతలను భయమో పక్షపాతమో లేకుండా నిష్టతో, నిజాయితీగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. అలాగే గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో శ్రీనివాసుల గూడాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి పద్మమ్మతో పాటు ఉప సర్పంచ్ లాచగరి గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు లాచగరి లక్ష్మమ్మ, శ్రీనివాస్ రెడ్డి, జనముల శ్రీనివాస్, జనములు కాలమ్మ, కుమ్మరి శ్రీలత, వడ్ల మల్లేష్, పూల లక్ష్మమ్మ,గ్రామ యువకులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రాంతిహై స్కూల్ చంద్రుగొండలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి

**- క్రాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరాముల నాగేశ్వర్.**







**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ నందు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 138వ, జయంతి ఉత్సవాలను నెక్కొండ మండల కేంద్రంలోని క్రాంతి హై స్కూల్ ఆడిటోరియంలో విద్యార్థుల సమక్షంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి, ఘనంగా నిర్వహించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో క్రాంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీరాముల నాగేశ్వర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్లో శ్రీనివాస్ అయ్యంగార్ కోమల తమ్మల్ దంపతులకు 22 డిసెంబర్,1887న జన్మించారు, రామానుజన్ ఒక అద్భుతమైన భారతీయ గణిత మేధావి,రామానుజన్ చిన్నప్పటి నుంచే గణితంపై అపారమైన ఆసక్తి ఉండేది, పుస్తకాలు చదివి నేర్చుకున్నాడు, అనంత శ్రేణులు, నిరంతర భిన్నాలు, సంఖ్యా సిద్ధాంతం వంటి అంశాలలో, అనేక కొత్త సిద్ధాంతాలు, ఫార్ములాలు కనుగొన్నారు, 1729 రామానుజన్ సంఖ్యను వివరించడం, జిహెచ్ హార్ట్ తో కలిసి కేంబ్రిడ్జిలో పని చేయడం ముఖ్యమైనవి, గణితం అనేది మానవుల నిత్యజీవితంలో ఎంతో ప్రాముఖ్యమైనది, ప్రతి సమస్యలో గణిత శాస్త్రం ముఖ్యమైనది,గణితశాస్త్రంను మదర్ సబ్జెక్టుగా పిలుస్తున్నాం, గణితం లేనిది మానవ జీవితం లేదు, కావున నేటి బాలలు రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని గణితశాస్త్రంలో నైపుణ్యాలు తార్కికత్వాన్ని పెంపొందించుకొని, ఉత్తమ ఫలితాలు సాధించాలని, విద్యాభివృద్ధిలో ఉన్నత స్థాయికి ఎదగాలనీ, గణిత శాస్త్ర సమస్యల పట్ల సులుబ పద్ధతులను పాటించి ప్రగతిని సాధించాలన్నారు,ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ , స్కిట్లు,డాన్సులు సంస్కృతి కార్యక్రమాలు మ్యాథ్స్ పైన క్విజ్ కాంపిటీషన్లను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీనివాస రామానుజన్ దేశానికే ఆదర్శం

**ఘనంగా శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి**

**- ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి**



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ నందు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ గారి 138వ జయంతి ఉత్సవాలను నెక్కొండ మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ నందు విద్యార్థుల సమక్షంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి, ఘనంగా నిర్వహించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకల్ యాదగిరి మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్లో శ్రీనివాస్ అయ్యంగార్ కోమలతమ్మల్ దంపతులకు 22 డిసెంబర్,1887న జన్మించారు, రామానుజన్ ఒక అద్భుతమైన భారతీయ గణిత మేధావి,రామానుజన్ చిన్నప్పటి నుంచే గణితంపై అపారమైన ఆసక్తి ఉండేది, పుస్తకాలు చదివి నేర్చుకున్నాడు, అనంత శ్రేణులు, నిరంతర భిన్నాలు, సంఖ్యా సిద్ధాంతం వంటి అంశాలలో, అనేక కొత్త సిద్ధాంతాలు, ఫార్ములాలు కనుగొన్నారు, 1729 రామానుజన్ సంఖ్యను వివరించడం, జిహెచ్ హార్ట్ తో కలిసి కేంబ్రిడ్జిలో పని చేయడం ముఖ్యమైనవి, గణితం అనేది మానవుల నిత్యజీవితంలో ఎంతో ప్రాముఖ్యమైనది, ప్రతి సమస్యలో గణిత శాస్త్రం ముఖ్యమైనది,గణితశాస్త్రంను మదర్ సబ్జెక్టుగా పిలుస్తున్నాం, గణితం లేనిది మానవ జీవితం లేదు, కావున నేటి బాలలు రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని గణితశాస్త్రంలో నైపుణ్యాలు తార్కికత్వాన్ని పెంపొందించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని, విద్యాభివృద్ధిలో ఉన్నత స్థాయికి ఎదగాలనీ, గణిత శాస్త్ర సమస్యల పట్ల సులుబ పద్ధతులను పాటించి ప్రగతిని సాధించాలన్నారు,ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జ్ కంటే సంధ్యారాణి, ఉపాధ్యాయులు కళ్యాణి, సుస్మిత, సృజన మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేగుల గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన వేర్పుల కొమురయ్య ,ఉప సర్పంచ్ దోపతి అనిల్ రెడ్డి



**తొలి అక్షరం/కొడకండ్ల డిసెంబర్ 22:** మండలంలోని రేగుల గ్రామంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ గా వేర్పుల కొమురయ్య, ఉప సర్పంచ్ గా దోపతి అనిల్ రెడ్డి వారి బాధ్యతలను చేపట్టారు. వార్డు సభ్యులుగా వేర్పుల శారద, సరిత, గాయాల మల్లయ్య, బల్ల సందీప్, ముత్యం సోమయ్య, వేలల మమత ఈ , దౌపతి అనిల్, భూక్య కల్పన ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. నూతన సర్పంచ్ కొమురయ్య మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన నాపై గ్రామ ప్రజలందరూ నమ్మకంతో ఓట్లు వేసి ఈ అఖండ విజయాన్ని అందించిన గ్రామ ప్రజలందరికీ , నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపి నాకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకి అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ యొక్క నమ్మకాన్ని నేను కాపాడుకుంటానని నేటి నుండి గ్రామ సమస్యలపై దృష్టి సాధించి మీ అందరి సమక్షంలోనే వాటికి శాశ్వత పరిష్కారాన్ని తీసుకొస్తానని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటికి చేరేలా చూసుకుంటానని, మీ అందరి సహాయ సహకారాల వల్ల గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొని వెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# నెక్కొండ అభివృద్ధికి సరికొత్త బాట. నూతన పాలకవర్గానికి అభినందనలు

**తెలిపిన టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో టిపిసిసి సభ్యులు శ్రీ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పాల్గొని కార్యక్రమానికి నిండుతనాన్ని తీసుకువచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులను శాలువాలతో సత్కరించి, వారికి గ్రామాభివృద్ధి పట్ల దిశానిర్దేశం చేశారు. **భరోసా:** నెక్కొండ ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరియు అభివృద్ధి నిధుల కోసం ప్రభుత్వం వద్ద ప్రత్యేక చొరవ తీసుకుంటానని రంజిత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. **నాయకత్వం:** పార్టీలకతీతంగా గ్రామాన్ని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దేలా పాలకవర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు.శ్రీ పెండ్యాల హరిప్రసాద్ నాయకత్వంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ప్రగతి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షిద్దాం! నూతన పాలకవర్గానికి మరియు పెండ్యాల హరిప్రసాద్ కి శుభాకాంక్షలు.

# నాంచారి పేట నూతన పాలకవర్గాన్ని సన్మానించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్

**పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి: ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకోండూర్ మండలం నాంచారి పేట గ్రామాన్ని నూతన పాలకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం సందర్భంగా నాంచారి పేట గ్రామపంచాయతీ పరిధిలో గెలుపు పొందిన నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్ రాంరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి షీల్డు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వరకే పార్టీలు ఉంటాయని ఎన్నికల అనంతరం గ్రామ అభివృద్ధి కోసం పాలకవర్గమంతా కలిసి పనిచేయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీరుస్తూ గ్రామాన్ని మండలంలోని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలని సూచించారు. మా ఫౌండేషన్ నుండి గ్రామానికి కావాల్సిన సహకారం ఎప్పుడూ అందిస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువకులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారు

- **రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం**
- **మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 22:** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజా పాలన వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేర్కొన్నారు.పంచాయతీ పాలకవర్గాల ప్రమాణ స్వీకారోత్సవంలో భాగంగా మండలంలోనీ బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన జమస్తాన్ పురం సర్పంచ్ సంకెపల్లి స్వాతి మనోరంజన్ రెడ్డి, కంటయపాలెం సర్పంచ్ రాగి సంగీత జగదీష్,మాటేడు సర్పంచ్ నగర బోయిన సునీల్ యాదవ లను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శాలువులతో సత్కరించారు. అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని తొర్రూరు, దేవరుప్పుల, పాలకుర్తి మండలాల్లో బీఆర్ఎస్ ప్రభంజనం వీచిందని, ప్రజలు తమ పార్టీ వెంట ఉన్నారనడానికి పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు 38 శాతం ప్రజలు అండగా నిలవగా, ప్రస్తుతం 43 శాతం ఓటర్లు పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. రోజు రోజుకు బీఆర్ఎస్ కు మద్దతు పెరుగుతుందని, ఎవరు అధైర్య పడవద్దని రానున్న ఎన్నికల్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయేనని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకుని బలప్రయోగం చేసినా,అక్రమాలకు పాల్పడినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వెంటే నిలిచారన్నారు. రెండో విడత ఎన్నికల్లో బీ మద్దతుదారులు భారీసంఖ్యలో గెలవడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు.నూతన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని, ప్రజల పక్షాన నిలబడి కొట్లాడి నిధులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, నాయకులు ప్రమోద్. బిక్షపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య









**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 22:** రామన్నపేట మండలం తుమలగూడెం గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ బోగారం గ్రామ సర్పంచ్ కునురీ సాయి కుమార్ గౌడ్ సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ పల్లివాడ గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ కుంకుడుపముల గ్రామ సర్పంచ్ గొలుసుల సత్తయ్య నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు..

# ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం












**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 22:** రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన గరిక సత్యనారాయణ ని పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



# మాటలతో కాదు.. పనితనం చేసి చూపిస్తాం

**● బాధ్యతలు స్వీకరించిన వెలి జర్ల గ్రామ సర్పంచ్ ఆర్. బాబు**

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** ఫరూఖ్ నగర్ మండలం వెలి జర్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా ఆర్. బాబు నాయక్, ఉప సర్పంచ్‌గా దొడల వెంకటేష్ యాదవ్‌తో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆర్. బాబు నాయక్ మాట్లాడుతూ.....గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన తాను, శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని ప్రమాణం చేశారు. భారత దేశ సార్వభౌమత్వం, ఏకత్వాన్ని కాపాడుతూ, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 మరియు దాని కింద రూపొందించిన నియమావళి ప్రకారం తన విధులు, బాధ్యతలను భయమో పక్షపాతమో లేకుండా నిష్టతో, నిజాయితీగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.అలాగే



గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని,తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన వెను వెంటనే తాగునీటి సమస్య మొదటి సంతకం చేశారు. మాటలతో కాదు పనితనంతో చూపిస్తామన్నారు.ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పాలకవర్గం అంతా కలిసికట్టుగా పనిచేసి వెలి జర్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.అనంతరం ఉప సర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్



మాట్లాడుతూ...,సర్పంచ్‌కు పూర్తి సహకారం అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తామని చెప్పారు.వార్డు సభ్యులు కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులుగా వీరమోని పవన్ కుమార్, వడ్ల అనిత, ఆంగోత్ రవి, డి. ప్రవళిక, దొడ్డి లక్ష్మి, తుప్పరి రమేష్, పాతావత్ వెంకటయ్య, కావలి లక్ష్మయ్య, కేతవత్ లావణ్య, తుప్పరి వనజ కుమార్, డి. వెంకటేష్, పాలవత్ చందర్ ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణస్వీకార మహోత్సవానికి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి

**● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మెజారిటీ సర్పంచ్ ల గెలుపు**

**● కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి అభినందనీయం**

**● కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**





**తొలి అక్షరం/కేశంపేట్, డిసెంబర్ 22:** పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కేశంపేట్ మండలం పాపిరెడ్డిగూడ గ్రామ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన కేశంపేట మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ శశిరేఖ యాదయ్య, డిప్యూటీ సర్పంచ్ తాండ్ర జ్యోతి మరియు వార్డ్ మెంబర్ లందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. మన జాతిపిత మహాత్మా గాంధీ గారు కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ఆచరిస్తూ మన గ్రామాలలో త్రికరణశుద్ధితో పాలనను కొనసాగిస్తూ ముందుకు సాగాలని విన్నవించారు.అలాగే మీపై నమ్మకంతో ప్రజలు ఓటు వేసి గెలిపించారు వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగమై గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ గ్రామానికి కావలసిన మౌలిక వసతుల్లో ఎప్పుడు రాజీ పడకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ పాపిరెడ్డి గూడ గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని కోరారు.

# ఘనంగా శారదాదేవి 173వ జయంతి వేడుకలు

**● ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వామి తత్వదానందజీ**

**తొలి అక్షరం/హనుమకొండ :** శ్రీ రామకృష్ణ సేవా సమితి,హనుమకొండ ఆధ్వర్యంలో దివ్యజనని శారదా దేవి 173వ జయంతి వేడుకలు సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. హైదరాబాద్ రామకృష్ణ మఠ్ తరఫున ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వామి తత్వదానందజీ మాట్లాడుతూ.. శారదాదేవి జీవితం రామకృష్ణుడి భార్యగా లోకానికి సుపరిచితులైనా,జీవితకాలం బ్రహ్మచారిణిగానే గడిపారని,ఆమె బోధనలు రామకృష్ణ పరమహంస జీవితంతో మమేకమై ఆమెను పవిత్రమాతగా భక్తులు ఆరాధిస్తున్నారని,అందరితో కలుపుగోలుగా ఉంటూ ప్రేమ,సేవలతో అందరినీ మనవారిగా చేసుకోవాలన్న తపనతో ఉండేవారని,ఆమె రామకృష్ణుడి ప్రప్రథమ శిష్యురాలని తెలిపారు. తెలంగాణ వివేకానంద భావ ప్రచార కమిటీ ప్రతినిధి సూర్యప్రకాశ్ మాట్లాడుతూ.. మొక్కగా ఉన్నప్పుడే కంచె అవసరం. అది పెరిగి పెద్దయ్యాక పశువులు దాన్ని మేయలేవు. అట్లే బాల్యంలోనే ధ్యానాన్ని అభ్యసించి, స్థిర చిత్తం ఏర్పడ్డాక ఆ వ్యక్తి ఎక్కడున్నా, ఎవరితో కలిసిమెలిసి తిరిగినా అతని మనస్సులో ఎటువంటి మార్పు ఉండదని దాదాపు 150 మంది విద్యార్థినులను ఉద్దేశించి అన్నారు.అవంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ గీతా రాణి మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి,బిడ్డగా,తల్లిగా,భార్యగా బాలికలు మూల స్తంభాలని,వారి బాధ్యతలను పంచ దశ ఎజెండాగా,గుణ-గణాల మంచిచెడులను గీతా రాణి విశ్లేషించారు. చిదర రుద్రయ్య కుటుంబ సభ్యుల సౌజన్యంతో ప్రసాద పంపిణీ జరిగిన అనంతరం కోశాధికారి కేవీ రావు వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఫ్లాట్ అసోసియేషన్ ప్రతినిధులు రెంటాల కేశవ రెడ్డి, తిరువరంగం ప్రభాకర్,ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి,ధర్మకర్తలు ఎన్ఆర్ఐ తోట నరేందర్,చెంచారపు మధుసూదన్ రెడ్డి, చిదర రుద్రయ్య,రవిచందర్,కెవి రావు,అరుణ్ నాయక్(డఫోడిల్స్,ఆక్స్ఫర్డ్,అవంతి,విశ్వశాంతి) ఉన్నత పాఠశాలల విద్యార్థినులు,టీచర్లు,సేవా సమితి ప్రతినిధులు విష్ణువర్ధన్ రెడ్డి,సూర్య,శారదా మాతృమండలి టీమ్ సభ్యులు మూల లక్ష్మమ్మ, గోరంటల స్వరూప,చిదర అంజనీ దేవి,స్రవంతి, శిల్ప,వీణ,ధనలక్ష్మి,శ్వేత,నీలిమ,సరోజ,సౌమ్య,వాసవి, యువ విభాగ్ కన్వీనర్ సుమన్,విష్ణు,మహేశ్, రవళి,రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.








# రేగుల తండా సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన గుగులోతు వినోద విజయ్

**రెండోసారి మా కుటుంబాన్ని ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు -గూగుల్ విజయ్**



**తొలి అక్షరం/కొడకండ్ల డిసెంబర్ 22:** మండలంలోని రేగులతండా సర్పంచ్ గా వినోద విజయ్, ఉపసర్పంచ్ గా గుగులోత్ సోమన్న, వార్డు సభ్యులుగా గూగుల్ నవీన్, భూక్య సరిత, భూక్య శ్రీదేవి, భూక్య గణేష్, గుగులోతు రుక్కి, గుగులోతు పార్వతి, గుగులోతు సోమన్న , గుగులోతు లలిత నేడు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. సర్పంచ్ వినోద మాట్లాడుతూ సర్పంచ్‌గా ఎన్నికైన తాను, శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని ప్రమాణం చేశారు. భారత దేశ సార్వభౌమత్వం, ఏకత్వాన్ని కాపాడుతూ, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 మరియు దాని కింద రూపొందించిన నియమావళి ప్రకారం తన విధులు, బాధ్యతలను భయమో పక్షపాతమో లేకుండా నిష్టతో, నిజాయితీగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.రెండోసారి కూడా మాపై నమ్మకం ఉంచి మాకు ఓట్లు వేసి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ మాకు సహకరించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు. తండాలో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి మీయొక్క నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని వచ్చి వాటి పరిష్కారానికి అందరం కలిసి పోరాడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గాన్ని ఆశీర్వదించడం జరిగింది.

# 7వ డివిజన్‌లో కోటి రూపాయలతో అభివృద్ధి పనులు

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి బాటలు..**

**గతంలో లేని విధంగా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు..**

**రాజకీయాలకు తావులేకుండా అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు..**

**ప్రజల సమస్యలే పరిష్కారంగా పనిచేస్తున్నాం..**

**ప్రజల దృష్టికి వచ్చిన సమస్యలను తెలియజేయండి**

**7వ డివిజన్‌లో రూ 100 లక్షల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని..**

**తొలి అక్షరం/హనుమకొండ :** రాజకీయాలకు అభివృద్ధి విషయంలో తావులేకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.7వ డివిజన్ లో రూ.100 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణం,కల్వర్ట్ నిర్మాణం,పబ్లిక్ గార్డెన్ లో చిన్న పిల్లలకు ఆట వసతుల కల్పన లకు వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ క్రమంలో కాకాజీ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే స్థానికంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పరిశీలించారు.వర్షాకాలంలో ప్రధానంగా డ్రైన్ ద్వారా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నగరంలో అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా కృషి చేస్తున్నామని అన్నారు.నియోజకవర్గ పరిధిలో గతంలో కాంగ్రెస్ కార్పొరేటర్స్ ఉన్న ఒక్కో వార్డుకు కనీసం 50 లక్షలు పెట్టిన దాఖలాలు లేవని నేడు ప్రతీ వార్డుకు 5 కోట్ల పై మేర నిధులను కేటాయించి,పనులను పూర్తి చేస్తున్నమన్నారు.కార్పొరేషన్ నిధులు,ఎమ్మెల్యే నిధులు,ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులను నిధులను సద్వినియోగం చేసుకుంటున్నామని తెలిపారు.అభివృద్ధి విషంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలని కొన్ని చోట్ల ప్రజలు అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. గెలిచిన నాటి నుంచి ప్రజల సమస్యల పరిష్కారానికి





పాటుపడుతున్నామని ఎమ్మెల్యే నాయిని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్,యూత్ నాయకులు తోట పవన్ ,మాజీ కార్పొరేటర్ శేఖర్, సోమ నాగేశ్వర్ రావు,బిన్నీ లక్ష్మణ్ వాకర్ అసోసియేషన్ సభ్యులు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామన్నపేట ఐజిఎంలో సెమీ క్రిస్మస్ వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 22:** రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న ఐజిఎం చర్చి నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగినవి ఈ కార్యక్రమానికి విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారువివిధ ప్రాంతాల నుంచి పాస్టర్స్ పూర్వ విద్యార్థులు వచ్చి తమ యొక్క నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునిఅందరూ కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలు కార్యక్రమంలో పాల్గొనడానికి అవకాశం కల్పించిన ఐజిఎం డైరెక్టర్ పాస్టర్ ఓబేద్ మీసాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు

# పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

**● గుండెపూడి గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన లకవత్ రవి ● ఉప సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ఉప్పిరెడ్డి**

**తొలి అక్షరం/మరిపెడ డిసెంబర్ 22:** మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా లకావత్ రవి ఉప సర్పంచ్‌గా గడ్డం ఉప్పిరెడ్డి తో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లకావత్ రవి మాట్లాడుతూ. గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన తాను, శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని ప్రమాణం చేశారు. భారత దేశ సార్వభౌమత్వం, ఏకత్వాన్ని కాపాడుతూ, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 మరియు దాని కింద రూపొందించిన నియమావళి ప్రకారం తన విధులు, బాధ్యతలను భయమో పక్షపాతమో లేకుండా నిష్టతో, నిజాయితీగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.అలాగే గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని,తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, వీధి దీపాలు, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన వెను వెంటనే తాగునీటి సమస్య మొదటి సంతకం చేశారు. మాటలతో కాదు పనితనంతో చూపిస్తామన్నారు.ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో




మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పాలకవర్గం అంతా కలిసికట్టుగా పనిచేసి గుండెపుడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.అనంతరం ఉప సర్పంచ్ గడ్డం ఉప్పిరెడ్డి మాట్లాడుతూ.సర్పంచ్‌కు పూర్తి సహకారం అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తామని చెప్పారు.వార్డు సభ్యులు కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు .ప్రమాణస్వీకార మహోత్సవానికి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.



# దేవుడి సాక్షిగా, ప్రజల సాక్షిగా... ఉప్పరిగడ్డ సర్పంచ్‌గా చందు నాయక్ ప్రమాణం

**ఎన్నికలు ముగిశాయి...ఇక గ్రామాభివృద్ధే లక్ష్యం**

**అట్టహాసంగా సర్పంచ్ చందు నాయక్ ప్రమాణ స్వీకారోత్సవం**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** ఫరూఖ్‌నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ చందు నాయక్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. దేవుడి సాక్షిగా, గ్రామ ప్రజల సాక్షిగా చందు నాయక్ అనే నేను ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు తన వార్డు సభ్యులతో కలిసి అధికారికంగా ప్రమాణం చేశారు.ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం చందు నాయక్ మాట్లాడుతూఉప్పరిగడ్డ గ్రామ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు.ఎన్నికల వరకే పోటీ ఉంటుందని, పోటీలో ఒక్కరే గెలుస్తారని, కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత అందరం ఒకటేనని అన్నారు. ఇకపై పార్టీలకు అతీతంగా, కులమతాలకు తావులేకుండా, గ్రామ ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని దశలవారీగా పరిష్కరిస్తానని, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, వీధిదీపాలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గ్రామస్తుల సహకారంతో ఉప్పరిగడ్డను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని పేర్కొన్నారు.ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి: కల్లూరు ఏసీపీ






**తొలి అక్షరం /ఏన్కూర్ డిసెంబర్ 22:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు.సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్” కార్యక్రమంలో భాగంగాసోమవారం ఏన్కూర్ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో రేపల్లెవాడలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని పేర్కొన్నారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.డిజిటల్ అరెస్ట్ అనేది చట్టంలో లేదని, ఏ పోలీస్ అధికారి నేరుగా వాట్సప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని ఎవరైనా కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు.కార్యక్రమంలో సిఐ మత్తులింగం, ఎస్సై సంధ్య పాల్గొన్నారు.

# రాసమల్లగూడ గ్రామ సర్పంచ్‌గా నత్తి శివరాములు నూతన బాధ్యతలు స్వీకరణ

**అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తా...మీ నమ్మకాన్ని గెలిపించుకుంటా.**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** ఫరూక్ నగర్ మండలం రాసమల్లగూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నత్తి శివరాములుతో పాటు,ఉప సర్పంచ్ మెరుగు మహేందర్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సాదాసీదాగా ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నత్తి శివరాములు మాట్లాడుతూ... నిబద్ధత, నిజాయితీ, పారదర్శక పాలననే తన పాలనా మూలసూత్రాలుగా పాటిస్తానని స్పష్టం చేశారు. గ్రామాన్ని ఒక కుటుంబంలా భావించి, ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే తన లక్ష్యమని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో గ్రామ ప్రజల భాగస్వామ్యం, సూచనలు స్వీకరిస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.అలాగే గ్రామంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొల్పడంలో అందరి సహకారం అవసరమని కోరుతూ, యువత, మహిళలు, రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి రాసమల్లగూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రవీందర్ ,పెద్దలు, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొని నూతన సర్పంచ్‌కు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా రామానుజన్ జయంతి.. జాతీయ గణిత దినోత్సవ వేడుకలు





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** ఓంకార్ సాహితి విద్యాలయం ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రిటైర్డ్ గణిత ఉపాధ్యాయుడు పాండు రంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యం. కె. రాజన్. ప్రిన్సిపాల్ అజిత రాజన్, గణిత ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది సమక్షంలో. విద్యార్థులు వివిధ గణిత నమూనాలు మరియు కళలు,చేతితో తయారుచేసిన ప్రతిమలు, చిత్రలేఖనం, మొదలైన అంశంలో తమ ఆసక్తి మరియు ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వినూత్నమైన, తార్కిక ఆలోచనను ప్రోత్సహించడం మరియు విద్యార్థులలో గణితంపై ప్రేమను పెంపొందించడం, కళలు సాంస్కృతిక విద్యయందు పిల్లలకు ఆసక్తిని పెంపొందించడం, రోజువారి జీవితంలో ఉపయోగపడే విధంగా ఎంతో అద్భుతంగా ప్రదర్శన చేశారని ముఖ్య అతిథి అభినందించారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా...

**కుత్బుల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: సర్పంచ్ సరిత శ్రీకాంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ గ్రామ సర్పంచ్ గా సరిత శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం**






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, కుత్బుల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని నూతనంగా ఎన్నికైన కుత్బుల్లాపూర్ గ్రామ సర్పంచ్ సరిత శ్రీకాంత్ రెడ్డి, అన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూర్ మండల పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సరిత శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సరిత శ్రీకాంత్ రెడ్డి, మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆదరించి భారీ మద్దతుతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, మౌలిక వసతుల కల్పనతో పాటు పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని సమిష్టిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.ప్రమాణస్వీకార కార్యక్రమంలో మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువత, పెద్ద ఎత్తున పాల్గొని నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి పూలమాల, శాల్వతో ఘనంగా సన్మానించారు.

# కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం వేడుకలు




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** షాద్ నగర్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీ లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల ఆవరణంలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు గణితానికి సంబంధించిన వివిధ అంశాలను ఎంతో చక్కగా ప్రదర్శించి మిగతా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రఫత్ సుల్తానా మాట్లాడుతూ గణిత ప్రాముఖ్యతని వివరించారు.మానవ పురోగతిలో గణితం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూతరగతి గదిలో గణితం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడానికి మరియు ఆచరణాత్మక సమస్యలను పరిష్కరించడంలో ఇది ఎలా సహాయపడుతుందో ప్రజలకు తెలియజేయడానికి జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటారు.జాతీయ గణిత దమానవ పురోగతిలో గణితం యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ గణితం పట్ల ప్రతి ఒక్కరూ ఎంతో శ్రద్ధ చూపించాలని కోరారుప్రతి సంవత్సరం డిసెంబర్ 22న, భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ సాధించిన విజయాలను గౌరవించడానికి మరియు ఆయన జయంతిని స్మరించుకోవడానికి భారతదేశం జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటుంది.గణిత దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థి విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రాం నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు మరియు పాఠశాల గణిత ఉపాధ్యాయులను సన్మానించారు.




# గ్రామ ప్రజల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను

**దేవుని బండ తండా గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎం. శ్రీను చౌనాన్**

**దేవునిబండ తండా గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం**

**తండా త్రాగునీటి సమస్య పరిష్కారానికి మొదటి సంతకం చేసిన సర్పంచ్ శ్రీను**

**అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం**






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** ఎం శ్రీను చౌహాన్ అనే నేను దేవునిబండ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గా దేవుడి సాక్షిగా గ్రామ ప్రజల సాక్షిగా ప్రమాణం చేస్తున్నాను.. అంటూ ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని దేవునిబండ తండా గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ఎం శ్రీను చౌహాన్ సోమవారం అట్టహాసంగాఉప సర్పంచ్ తన వార్డు సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ దేవినిబండ తండా గ్రామ అభివృధి కోసం అనునిత్యం కృషి చేస్తానని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ పురేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి గీతా గారు దేవుని బండ తండా గ్రామ ఉప సర్పంచ్ బాదావత్ శామ్ లాల్ వార్డు సభ్యులు పి మారు ,అరుణ ,ఎం వాలీ ,డి సుధాకర్ ,పి బాలాజీ ,పి జాను ,డి సమంత మాజీ జెడ్పీటీసీ బాదావత్ అరుణ గోవింద్ నాయక్ జగన్ శంకర్ చందు ఎన్ సూర్య ఈశ్వర్ పవన్ శంకర్ రామదాస్ జాను సేవ్యా ఎం గోవింద్ శివ శంకర్ గ్రామ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ చంద్రశేఖర్ అను నేను

**- జాకారం గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నాయినోనిపల్లి చంద్రశేఖర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడ మండలం జాకారం గ్రామంలో నూతన పాలకవర్గం పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసిన ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా ముందుండి గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తానని ఎలక్షన్ ఉన్నప్పుడు మాత్రమే పార్టీలు తర్వాత గ్రామంలోని అందరం సమైక్యంగా ముందుకు సాగి గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లేందుకు గ్రామస్తులు సహాయస సహకారాలు ఎంతో ముఖ్యమని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి సారధ్యంలో గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కంకణ బద్ధుడనై పని చేస్తానని తెలిపారు. ఇక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాకారం గ్రామంలో సర్పంచ్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామానికి అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధిక నిధులు తెచ్చే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి గ్రామాన్ని రాబోవు రోజులలో ఆదర్శ గ్రామంగా నిలిపేందుకు తోడ్పాటు అందిస్తామని తెలియజేశారు. సర్పంచ్ గా ఎన్నికైన ఎన్ చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు కేకే కృష్ణ, గుట్ట రాజు,చందు నాయక్,మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మేకగూడ నాట్కో పరిశ్రమ మాక్ డ్రిల్ నిర్వహణ

## పాల్గొని పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆర్డీవో సరిత







**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** ప్రకృతి విపత్తులు, పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మేకగూడలోని నాట్కో ఇండస్ట్రీస్ ఆవరణలో సోమవారం మాక్ డ్రిల్ (ప్రయోగాత్మక విపత్తు నిర్వహణ సాధన) కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజును నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి హాజరై ఏర్పాట్లను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాక్ డ్రిల్‌కు సంబంధించిన అగ్నిమాపక పరికరాలు, రక్షణ సామగ్రిని పరిశీలించి, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు సూచనలు చేశారు. పరిశ్రమల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందన్న వాస్తవాన్ని గుర్తు చేస్తూ, ముందస్తు అప్రమత్తతే అసలైన భద్రత అని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవిస్తే నష్టాలు కేవలం ఆస్తికే పరిమితం కాకుండా అమూల్యమైన మానవ ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారతాయని కలెక్టర్ తెలిపారు. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా పరిశ్రమ యాజమాన్యం, అధికారులు, కార్మికులు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. **సేఫ్టీ పరికరాల వినియోగం తప్పనిసరి** కార్మికులు విధి నిర్వహణలో ఉండగా సేఫ్టీ హెల్మెట్, గ్లౌజులు, షూస్ వంటి రక్షణ పరికరాలను తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు. భద్రతా నిబంధనల పట్ల నిర్లక్ష్యం ప్రమాదాలకు ఆహ్వానం పలికినట్టేనని హెచ్చరించారు. **అత్యవసర పరిస్థితులపై ప్రత్యక్ష సాధన** మాక్ డ్రిల్‌లో పరిశ్రమలో అగ్నిప్రమాదం, రసాయన లీకేజీ వంటి అత్యవసర పరిస్థితులు సంభవించినట్లుగా ఊహించి, అగ్నిమాపక చర్యలు, గాయపడిన వారికి తక్షణ ప్రథమ చికిత్స, అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తరలింపు, సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది, వైద్య బృందాలు, నర్సులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో స్పందించే విధానాన్ని కార్మికులకు వివరించారు. **విపత్తులు రాకముందే అప్రమత్తతే భద్రత** ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, విపత్తులు జరగకముందే అప్రమత్తంగా ఉండటమే ఉత్తమ పరిష్కారమని కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్‌ల ద్వారా తరచూ సాధన చేయడం వల్ల ప్రమాదాల తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్, డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలోని హెల్త్ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, పోలీస్ డిపార్ట్మెంట్, ట్రాఫిక్ పోలీస్, ఇండస్ట్రియల్ డిపార్ట్మెంట్, ఎఫ్‌డీఆర్ఎఫ్, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు. పరిశ్రమల్లో భద్రతే ప్రథమ ప్రాధాన్యంగా ఉండాలని, ఇలాంటి మాక్ డ్రిల్ కార్యక్రమాలను తరచుగా నిర్వహించాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సూచించారు. అలాగే షాద్‌నగర్ ఆర్డీవో సరిత, తహసిల్దార్లు నాగయ్య, సైదులు, వివిధ శాఖల అధికారులు, పరిశ్రమ యాజమాన్యం, భద్రతా సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నవీన్ నీకు మంచి రాజకీయ భవిష్యతు ఉంది: కేసీఆర్

**కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**తన మద్దతుతో గెలిచిన అత్యధిక సర్పంచులు**

**గెలిచిన సర్పంచుల గురించి కేసీఆర్ కి తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామంలో బీఆర్ఎస్ సర్పంచ్ పాండు గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన కేసీఆర్**

**ఎమ్మెల్యే గ్రామంలో పై చేయి సాధించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన కేసీఆర్**

**స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు అండగా నిలవడం అభినందనీయం**

**భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించిన కేసీఆర్**

**ప్రమాణ స్వీకారం చేయనున్న సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు సభ్యులకు శుభాకాంక్షలు: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** తెలంగాణ భవన్ లో మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి అధ్యక్షతన నిన్న జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ నేతలతో సమావేశంలో మరియు మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మాజీయంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సిలతోపాటు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ప్రత్యేకంగా కలుసుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. షాద్ నగర్ బీఆర్ఎస్ నుండి తన మద్దతుతో పోటీ చేసి గెలిచిన సర్పంచుల వివరాలను కేసీఆర్ గారికి తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. అంతేకాకుండా షాద్ నగర్ లో సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులకు ఎదురైనా సమస్యలను కేసీఆర్ గారికి తెలియజేస్తు,బీఆర్ఎస్ పార్టీ పట్ల మరియు కేసీఆర్ గారి పట్ల ఎల్లప్పుడూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఉండే షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిందం పాండును గెలిపించిన తీరును కూడా కేసీఆర్ గారికి వివరించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా కేసీఆర్ గారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తూ నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశీర్వదించి,బీఆర్ఎస్ పార్టీ సపోర్ట్ ఎల్లప్పుడు ఉంటుందని,షాద్ నగర్ లో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులకు అన్ని రకాలుగా అండగా ఉండి గెలిపించుకోవడం పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందిస్తూ, నూతనంగా గెలిచి ప్రమాణ స్వీకారం చేయనున్న సర్పంచులకు,ఉప సర్పంచులకు,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాటేపల్లి కిరణ్‌ను పరామర్శించిన మైనార్టీ జిల్లా నాయకులు

**తొలి అక్షరం/కల్లూరు, డిసెంబర్ 22 :** కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ ను కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ బాజీ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విషయాలు పై జాగ్రత్తగా ఉండాలని సూచించడం జరిగిందని అన్నారు. స్నేహానికి మారుపేరుగా ఒక కుటుంబ సభ్యులుగా ఉండే కిరణ్ ను దేవుడు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రెహ్మత్ , ముస్లిం మైనార్టీ నాయకులు, వడ్ర కాలనీ నాయకులు దుర్గారావు పరామర్శించి ఆరోగ్యానికి సంబంధించిన తగు సూచనలు చేశారు.

## ఎంఈఓగా చరణ్ సింగ్ బాధ్యతలు స్వీకారణ

**తొలి అక్షరం/ఖానాపూర్ డిసెంబర్ 22:** ఖానాపురం మండల విద్యాధికారిగా మాలోత్ చరణ్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,వివిధ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, ఎంఆర్ సి కార్యాలయం ఉద్యోగులు చరణ్ సింగ్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామ్, ఆరిఫ్ హుస్సేన్, కుమారస్వామి, మంజుల, రాజశేఖర్, పెండెం భాస్కర్, భిక్షపతి, రామ్మోహన్ రావు, మల్లయ్య,సుజన ప్రసాద్ రావు, రవీందర్, జేతురాం నాయక్ , రాజు, భాస్కర్ కార్యాలయం ఉద్యోగులు శశిధర్, రజని, రమేష్,భాస్కర్, శ్రీను, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నానని మీకేం కాదనీ.. కొత్త సర్పంచులకు ఎమ్మెల్యే "శంకరుడి" అభయం

**ప్రమాణ స్వీకారం పండుగలా...**

**కొలువుదీరిన కొత్త సర్పంచులు**

**ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన "ఎమ్మెల్యే శంకర్"**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 22:** సుమారు రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత గ్రామ పంచాయతీలకు నూతన పాలకవర్గాల రాకతో కొత్త కళ వచ్చింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 153 గ్రామపంచాయతీలలో సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు ఏర్పాటు చేశారు. 153 గ్రామపంచాయతీలలో 83 మంది పురుషులు సర్పంచులు ఉండగా 70 మంది మహిళలు సర్పంచులుగా ఎంపికయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఫరూక్ నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట, కొందుర్గు, జిల్లేడు చౌదరి గూడ మండలాలలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలను సిబ్బంది సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇన్నాళ్లూ పాలకవర్గాలు లేక నిర్వహణ కరువైన కార్యాలయాలకు బూజు దులిపి, రంగులు వేసి తుది మెరుగులు దిద్దారు. తమ గ్రామాలకు కొత్త సర్పంచ్ రాబోతుండడంతో అటు ప్రజల్లోనూ, ఇటు నూతన ప్రజాప్రతినిధుల్లోనూ ఉత్సాహం నెలకొన్నది. ఈ ప్రమాణ స్వీకారంతో పల్లెల్లో మళ్లీ ప్రజాపాలన మొదలై నిలిచిపోయిన అభివృద్ధి పనులు ఊపందుకుంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలోని గ్రామపంచాయతీలను కొన్నింటిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం సందర్శించారు. గూడూరులో సర్పంచ్ దయానందం, నందిగామ మండల కేంద్రంలో కొమ్ము కృష్ణ, తాళ్ల గూడెంలో జరిగిన ఆయా గ్రామ పంచాయతీల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన సర్పంచులకు శుభాభినందనలు తెలియజేశారు. తమ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నేనున్నానని మీకేం కాదని భరోసా ఇచ్చారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దశలో పయనించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. **ప్రమాణ స్వీకారం పండుగలా...** తమ తొలి ప్రమాణ స్వీకారాన్ని పండుగలా నిర్వహించుకోవాలని నూతన ప్రజాప్రతినిధులు నిర్ణయించుకున్నారు. బంధుమిత్రులకు, ఆత్మీయులకు ప్రత్యేక ఆహ్వాన పత్రాలు పంపి మరీ పిలుచుకుంటున్నారు. ప్రమాణ స్వీకారం ముగిసిన అనంతరం గ్రామాల్లో భారీ ప్రదర్శనలు చేపట్టేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొన్నది.

## ఘనంగా సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం


**తొలి అక్షరం/ములుగు జిల్లా డిసెంబర్ 22:**

గోవిందరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ మమత పంచాయతీ పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు చిన్ననాటి నుండి విద్యాబుద్ధులు నేర్చుకున్న శిష్యుడు ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ ని సన్నిహితుడు సర్పంచ్ జోగనాయక్ ని సత్కరించి అలింగనం చేసుకొని శిష్యుడు శ్రీకాంత్ ఎదుగుదలకు ఆనందభాష్పాలు రాల్చిన గురువర్యులు శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి నామవరపు విజయలక్ష్మి వెంకటేశ్వర్లు దంపతులు పాలకవర్గానికి శాలువాలతో సత్కరించారు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామంలోని పుర ప్రముఖులు మహిళలు పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించారు అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో విజయాత్ర చేశారు

# వివాహానికి చట్టబద్ధమైన వయస్సు పెంపు

**- చట్టం,పరిపక్వత సామాజిక బాధ్యత**

**- సీనియర్ జర్నలిస్ట్,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్22:** వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య భావోద్వేగ బంధం మాత్రమే కాదు అది చట్టపరమైన బాధ్యతలతో కూడిన ఒక సామాజిక వ్యవస్థ. అయితే దేశంలో మారుతున్న సామాజిక,ఆర్థిక పరిణామాల నేపథ్యంలో వివాహ వయస్సుపై పునఃసమీక్ష అవసరమని సీనియర్ జర్నలిస్ట్,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల అభిప్రాయపడుతున్నారు. సీనియర్ జర్నలిస్ట్ తనుగుల డా. జితేందర్ రావు విశ్లేషణ ప్రకారం పరిపక్వత లేని వయస్సులో తీసుకునే నిర్ణయాలు కుటుంబ వ్యవస్థను సంక్షోభంలోకి నెడుతున్నాయి అని ఆయన అన్నారు. **చట్టం ఏం చెబుతోంది?:** ప్రస్తుతం అమలులో ఉన్న బాల్యవివాహాల నిషేధ చట్టం–2006 ప్రకారం పురుషులకు 21 ఏళ్లు నిండాలి. మహిళలకు 18 ఏళ్లు నిండాలి. ఈ వయస్సు కంటే తక్కువలో జరిగే వివాహాలను చట్టం బాల్య వివాహాలు గా పరిగణిస్తుంది. అయితే స్త్రీ–పురుషుల మధ్య ఈ వయస్సు వ్యత్యాసం సామాజిక అసమానతలకు తావిస్తోందన్న చర్చ నడుస్తోంది. సవరణ బిల్లు - 2021 ప్రాధాన్యత ప్రకారం మహిళల వివాహ వయస్సును కూడా 21 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదనతో కేంద్ర ప్రభుత్వం 2021లో సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. **లింగ సమానత్వం:** పురుషులతో సమానంగా మహిళలకు కూడా విద్య, కెరీర్ పట్ల అవగాహన పెంచుకునే అవకాశం కల్పించడం. **భావోద్వేగ స్థిరత్వం:** 21 ఏళ్లు నిండిన తర్వాతే యువతలో సరైన నిర్ణయ సామర్థ్యం, ఆర్థిక స్వావలంబన పెరుగుతాయి. **కుటుంబ శ్రేయస్సు:** తొందరపాటు ప్రేమ వివాహాలు, ఆర్థిక ఇబ్బందుల వల్ల వచ్చే విడాకులను అరికట్టడం. **కఠిన నిబంధనలు లోపించిన అమలు** బాల్య వివాహాలను ప్రోత్సహించే తల్లిదండ్రులు, నిర్వహించే వ్యక్తులకు చట్టం కఠిన శిక్షలను నిర్దేశిస్తోంది. చట్టంలోని సెక్షన్ 9, 10, 11 కింద వీరు నేరస్థులుగా పరిగణించబడతారు. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఈ చట్టాల అమలు ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల నేటికీ అనేక బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వివాహం అనేది ఆవేశపూరిత నిర్ణయం కాకూడదు. అది పరిపక్వతతో కూడిన స్పష్టమైన ఆలోచన కావాలి. అని సీనియర్ జర్నలిస్ట్,తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల అంటున్నారు. వివాహ వయస్సు పెంపు అనేది కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదు అది ఒక ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పునాది. యువత విద్యావంతులై, ఆర్థికంగా స్థిరపడిన తర్వాతే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టడం వల్ల బలమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ దిశగా చట్టసభలతో పాటు మీడియా, పౌర సమాజం చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని సీనియర్ జర్నలిస్ట్ డా. జితేందర్ రావు తనుగుల తెలిపారు.